తిరుమల శ్రీవారిని దర్శించుకున్న దాస్యం

హనుమకొండ, జనవరి 18 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కలియుగ దైవం తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని మొక్కు చెల్లించినట్లు తెలిపారు.

భర్తపై వరకట్న వేధింపుల కేసు నమోదు

ఆత్మకూరు, జనవరి 18 : కొన్ని నెలలుగా తన భర్త అశోక్ వరకట్న వేధింపులకు గురి చేస్తున్నాడని శనివారం పెద్దాపురం గ్రామానికి చెందిన నాగసబోయిన కల్పన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. అశోక్, కల్పన ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. కాగా, అశోక్ వరకట్నం తేవాలని నిత్యం వేధిస్తూ కొడుతున్నాడు. కల్పన అమ్మనాన్న రమ– పోశాలుపై ఇటీవల కర్రతో దాడి చేశాడు. ఈ మేరకు కల్పన పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రేపటి నిరసనను విజయవంతం చేయండి

కాజీపేట, జనవరి 18 : కల్లు గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ డిమాండ్ చేశారు. కాజీపేటలోని కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయంలో శనివారం సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ వేర్వురుగా మాట్లాడుతూ.. కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20 న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పెద్దకోడెపాకలో సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

పెద్దకోడెపాకలో సర్వే పరిశీలన

ఎంపీడీవోపై ఎమ్మెల్యే గండ్ర ఆగ్రహం

శాయంపేట, జనవరి 18 : శాయంపేట ఎంపీడీవో ఫణిచంద్రపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన పనితీరు బాగోలేదని కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో జరుగుతున్న సర్వేను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. అప్పటికే అక్కడ ఎంపీడీవో ఫణిచంద్ర, తహసీల్దార్ సత్యనారాయణ, ఏవో గంగాజమున ఉన్నారు. కాగా, రేషన్‌కార్డులు లేని వారిని గుర్తించి వారి దరఖాస్తులు ఎందుకు తీసుకోవడం లేదని ఎంపీడీవో ఫణిచంద్రను ఎమ్మెల్యే ప్రశ్నించారు. పై అధికారుల నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు లేవని ఎంపీడీవో బదులివ్వడంతో ఎమ్మెల్యే మండిపడ్డారు. వెంటనే కలెక్టర్ ప్రావీణ్యకు ఫోన్ చేసి ఎంపీడీవో తీరు బాగోలేదని, పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ రవీందర్, దూదిపాల బుచ్చిరెడ్డి, చల్లా చక్రపాణి, చిందం రవి, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అబ్బు ప్రకాశ్‌రెడ్డి, కొమ్ముల భాస్కర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో సమగ్ర సమాచారం సేకరించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, జనవరి 18 : రేషన్ కార్డుల సర్వేలో దరఖాస్తుదారుల నుంచి సమగ్ర సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పులు లేకుండా సమాచారాన్ని అన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ఆర్ఐలు గిరిబాబు, లింగమూర్తి, వార్డు అధికారి అనిల్ పాల్గొన్నారు.

ఉర్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలి..

అండర్ రైల్వేగేట్ ప్రాంతం ఉర్సులోని హజరత్ మాషూక్ రబ్బానీ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్పొరేటర్ మరుపల్ల రవి, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, ఫీఠాధిపతులు నవీద్ బాబా, ఉబేద్‌బాబా పాల్గొన్నారు.

వరంగల్ : రేషన్‌కార్డుల సర్వేను పరిశీలిస్తున్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

23న బల్దియా షట్టర్ల అద్దె వేలం..

గ్రేటర్ కార్పొరేషన్ కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం కింది భాగంలో ఉన్న షట్టర్ల అద్దె వేలం ఈ నెల 23న నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తికి గల వ్యాపారులు ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు రుసుంతో పాటు రూ. 25 వేల డీడీ చెల్లించాలని తెలిపారు. రూ. 2 లక్షల సాల్వెన్సీ సర్టిఫికెట్‌తో 23న జరిగే బహిరంగ వేలానికి హాజరుకావాలన్నారు.

వీసీలో పాల్గొన్న బల్దియా కమిషనర్..

హనుమకొండ : నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు భరోసా తదితర పథకాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో శ్రీను, డీసీఎస్‌వో కొమురయ్య పాల్గొన్నారు.

'వేల గొంతులు-లక్ష డప్పులు' మహా ప్రదర్శన జయప్రదం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న మిట్టపల్లి సురేందర్, మంద కుమార్

హనుమకొండ చౌరస్తా/ఐనవోలు, జనవరి 18 : ఈ నెల 20న జరిగే 'వేల గొంతులు–లక్ష డప్పులు' మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్, ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. వేయిస్తంభాల గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, మంద రాజు, బండారి సురేందర్, గడ్డల సుకుమార్, బొచ్చు తిరుపతి, మంద స్వరాజ్, కిరణ్, రాజేష్ పాల్గొన్నారు. అలాగే ఐనవోలులో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చింత అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు డప్పులతో ర్యాలీ తీశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డల సుకుమార్, బొక్కల నారాయణ, ఏలియా, బాబు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనకు తరలి రావాలి..

హనుమకొండ : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు –వెయ్యి గొంతులు మహా ప్రదర్శనకు మాదిగ జర్నలిస్టులు తరలిరావాలని రచయిత, గాయకుడు మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. శనివారం నక్కలగుట్ట హరిత హోటల్‌లో మాదిగ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు బొక్క దయాసాగర్ అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 20న హనుమకొండలో జరిగే లక్ష డప్పులు–వెయ్యి గొంతులు సన్నాహక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఆయన చేశారు. సమావేశంలో బీసీ కవులు, కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న, ప్రముఖ రచయిత బైరాగి, సీనియర్ జర్నలిస్టు సుధాకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, రచయిత, గాయకుడు వరంగల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 7న నిర్వహించనున్న మహా ప్రదర్శనకకు బీసీ కవులు, కళాకారులు, మేధావుల ఐక్య వేదిక మద్దతు ప్రకటించింది. ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన 33 జిల్లాల సంఘీభావ యాత్ర శనివారం వరంగల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా హరిత హోటల్‌లో ఐక్య వేదిక కన్వీనర్ దరువు అంజన్న మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా బీసీలు వేలాది తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కవి మోహన్ బైరాగి, కళాకారులు వెంకటేచారి, పాలెటి రాజు, బిర్రు సురేందర్, గబ్బట కృష్ణ, బుల్లెట్ వెంకన్న పాల్గొన్నారు.

హెచ్ఎం అరుణకు షోకాజ్ నోటీసు

హనుమకొండ చౌరస్తా, జనవరి 18 : సంక్రాంతి సెలవుల అనంతరం ఈ నెల 18వ తేదీ నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం ప్రత్యేక తరగతులు నిర్వహించలేదని వచ్చిన ఫిర్యాదు మేరకు కాజీపేట మండలం తరాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు డీఈవో వాసంతి తెలిపారు. ఆదేశాలు ఉన్నా ఎందుకు తరగతులు నిర్వహించలేదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీస్‌లో పేర్కొన్నారు.

కేయూ విద్యా విభాగ పాఠ్యప్రణాళికా

అధ్యక్షురాలిగా విజయలత

హనుమకొండ చౌరస్తా, జనవరి 18 : కేయూ విద్యావిభాగ పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలిగా హైదరాబాద్ ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ విద్యావిభాగ సహ ఆచార్యులు విజయలతను రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విజయలత ప్రస్తుత పాఠ్యప్రణాళికా అధ్యక్షుడు రణదీర్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు.

ఇన్‌చార్జి తెలుగు విభాగాధిపతిగా సురేశ్‌లాల్

కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి తెలుగు విభాగాధిపతిగా విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ జ్యోతి మృతి చెందడంతో ఈ ఖాళీ ఏర్పడింది.

వెయ్యి స్తంభాల ఆలయంలో మౌలిక వసతులు కల్పించాలి

వరంగల్, జనవరి 18 : నగరంలోని వెయ్యి స్తంభాల ఆలయంలో మౌలిక వసతులు కల్పించాలని ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. శనివారం కుడా కార్యాలయంలో చైర్మన్‌ను కలిసిన గంగు ఉపేంద్ర శర్మ ఆలయం ముందు భాగంలో పార్కింగ్ కోసం చుట్టూ ఉన్న గృహాల యాజమానులకు నష్టపరిహారం చెల్లించి స్థల సేకరణ చేయాలని వినతి పత్రంలో కోరారు. దేవాలయానికి దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. మినీ గార్డెన్ ఏర్పాటు చేయాలని, హృదయ్ పథకంలో భాగంగా కళాకారుల కోసం ఏర్పాటు చేసిన వేదికను విస్తరించాలని కోరారు. ప్రస్తుత పార్కింగ్, పరిశుభ్రత కోసం సిబ్బందిని నియమించాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ త్వరలోనే డీపీఆర్‌ను రూపొందించి ఎంపీ కావ్యకు అందజేస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555
NTW-326584

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము
★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 18 : ఈ నెల 14 ,15వ తేదీల్లో హనుమకొండలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ పరిపాలనా భవనం ఎదుట విద్యార్థులతో కలిసి శనివారం మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పరిమళ, గణేశ్, అజయ్, వివేక్, పృథ్వీరాజ్, కల్యాణ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పండ్ల దుకాణం దగ్ధం

షార్ట్ సర్క్యూట్‌తో దుకాణంలో చెలరేగిన మంటలు

కాజీపేట, జనవరి 18 : కాజీపేట చౌరస్తా సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ పండ్ల దుకాణం దగ్ధమైంది. మడికొండకు చెందిన దూల అశోక్ రోడ్డు పక్కన పండ్ల బండి పెట్టుకున్నాడు. చౌరస్తా సమీపంలోని ఓ దుకాణం అద్దెకు తీసుకుని ప్రతి రోజు సాయంత్రం మిగిలిన పండ్ల బుట్టలను అందులో పెట్టుకున్నాడు. ఎప్పటిలాగే శనివారం అశోక్ షాప్ ఓపెన్ చేసి రోడ్డు పైకి వచ్చి బండిపై పండ్ల వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో షాపులో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. స్థానికులు నీళ్లు చల్లి మంటలు అర్పేందుకు ప్రయత్నించారు. మంటలు ఎక్కువవడంతో అగ్నిమాపక వాహనం, విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి వచ్చి మంటలు ఆర్పివేశారు. కాగా, పొగలు పండ్ల దుకాణం పైఅంతస్తులో ఉన్న బట్టల దుకాణంలోకి వ్యాపించాయి. దీంతో చౌరస్తాలో వాహనాలు నిలిచిపోడవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సైలు లవన్‌కుమార్, శివకుమార్ ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.

రోడ్డుపై కూలిన విద్యుత్ స్తంభం

పట్టించుకోని విద్యుత్ అధికారులు

రోడ్డుపైనే ఉన్న విరిగిన విద్యుత్ స్తంభం

న్యూశాయంపేట, జనవరి 18 : హంటర్ రోడ్డు జూ పార్కు సమీపంలోని రోడ్డుపై ఓ విద్యుత్ స్తంభం విరిగి పడి మూడు, నాలుగు రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు. దీంతో రాత్రి సమయంలో ఈ మార్గం గుండా వచ్చిపోయే వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం

హనుమకొండ, జనవరి 18 : రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు 56వ పుట్టిన రోజు సందర్భంగా శనివారం సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ విజయచందర్‌రెడ్డి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, కార్పొరేటర్లు బంక సంపత్ స్వరూప, రాంప్రసాద్–మానస, ప్రవీణ్‌కుమార్, కోలా రాజేశ్‌కుమార్‌గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఆర్టీసీ డీఎం మోహన్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, జనవరి 18 : సద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. శనివారం బాలసముద్రంలోని సామా జగన్మోహన్ స్మారక భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకుముందు సంగీత కళాకారుడు, సంగీత ఉపాధ్యాయుడు ఉమ్మడి లక్ష్మణాచారి త్యాగరాజస్వామి వేషం వేసి స్వామివారి ఉంఛవృత్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సనాతన సంప్రదాయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న సాహిత్య కళాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అప్పాల సుధాకర్, శివసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ తిరుపతయ్య, వ్యాపారవేత్త నకిరెకంటి రామ్మూర్తి, భద్రకాళీ దేవాలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు పాల్గొన్నారు.

కేయూలో అంతర్జాతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 18 : కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజీ ఆధ్వర్యంలో ఈ నెల 21 'డ్రగ్ డిస్కవరీ ఇన్నోవేషన్స్ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. అమెరికా నుంచి డాక్టర్ సాంబారెడ్డి 'న్యూ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై ఉపన్యాసం చేస్తారని, డాక్టర్ ఎంఎస్ రెడ్డి ప్లీనరీ స్పీకర్‌గా వ్యవహరిస్తారని ప్రొఫెసర్ ప్రసాద్ తెలిపారు. వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, డీన్ గాదె సమ్మయ్య, పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలు కృష్ణవేణి, నరసింహరెడ్డి, స్వరూపారాణి, షాయేద, నాగరాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

మేయర్ గుండు సుధారాణి

టాస్ వేస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జనవరి 18 : క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గిస్తాయని మేయర్ గుండు సుధారాణి అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కార్పొరేషన్ ఉద్యోగులకు రెడ్డిపురంలోని టీవీఎస్ ఎస్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన క్రీడా పోటీలను కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 24వ తేదీ వరకు బల్దియా ఉద్యోగులు, కార్పొరేటర్లకు క్రీడలు క్రికెట్, చెస్, బ్యాడ్మింటన్‌తో పాటు ఇతర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, సిబ్బంది క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. మేయర్, కమిషనర్ బ్యాటింగ్, బౌలింగ్ చేసి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, పీఆర్‌వో అయూబ్ అలీ, డీఎఫ్‌వో శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీంద్ర రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేశ్, లక్ష్మారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్ పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలను సమర్థవంతంగా నిర్వహించాలి : డీఎంహెచ్‌వో

రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

ఐనవోలు, జనవరి 18 : వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని డీఎంహెచ్‌వో అప్పయ్య ఆదేశించారు. శనివారం మండలంలోని కొండపర్తి పీహెచ్‌సీ పరిధిలోని ముల్కలగూడెం, నర్సింహులగూడెం, వెంకటాపురం గ్రామాల్లో జరుగుతున్న అవుట్ రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లిస్టు ప్రకారం ఎవరికైతే వ్యాక్సిన్ వేయాలో వారికి ముందే సమాచారం అందించాలన్నారు. వ్యాక్సినేషన్, ఇతర రికార్డులను పరిశీలించారు. వైద్య రికార్డుల ప్రకారం నర్సింహులగూడెంలో 56 మంది బీపీ, 26 మంది డయాబెటిస్, ముల్కలగూడెంలో 144 మంది బీపీ, 63 మంది డయాబెటిస్, వెంటాపురంలో 181 మంది బీపీ, 117 మంది హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్నారు. వీరందరికీ ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. కొండపర్తి వైద్యాధికారి శ్యాంప్రసాద్, సూపర్‌వైజర్ జ్యోతి ఉన్నారు.

మాట్లాడుతున్న సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి

దామెర, జనవరి 18 : మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం విద్యుత్ వినియోగదారుల సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్మన్ వేణుగోపాలచారి మాట్లాడుతూ.. సమస్య పరిష్కారమైతేనే వినియోగదారుడికి న్యాయం చేసినట్లవుతుందన్నారు. కొత్త సర్వీసులు సకాలంలో రిలీజ్ చేయాలని, బిల్లింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. వచ్చే వేసవిలో ఓవర్ లోడుతో ఉన్న గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు బిగించి ఎర్తింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సదస్సులో మెంబర్ ఆఫ్ ఫైనాన్స్ చరణ్‌దాస్, మెంబర్ ఆఫ్ టెక్నికల్ రమేశ్, హనుమకొండ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ, డివిజనల్ ఇంజినీర్ విజేందర్‌రెడ్డి, పరకాల ఏడీఈ దేవేందర్, ఏఏవో స్వాతి, ఏఈలు గుర్రం రమేశ్, చందులాల్, వెంకటేశ్వర్లు, ఇందుజ పాల్గొన్నారు.

సందీప్‌కు జాతీయ యువతేజం పురస్కారం

ఐనవోలు, జనవరి 18 : మండల కేంద్రానికి చెందిన బరిగెల సందీప్ యువతేజం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైనట్లు సంస్థ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తెలిపారు. ఈ మేరకు సందీప్‌ను ఆయన ఆహ్వానం పంపించారు. సందీప్ కొన్ని సంవత్సరాలుగా సాహిత్య రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అందులో వివరించారు. ఈ నెల 21న విజయవాడలో ఈ పురస్కారం అందుకోనున్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆటో కార్మికులు

ఆటో కార్మికుల హక్కుల సాధనకు పోరాటం

హనుమకొండ, జనవరి 18 : ఆటో కార్మికుల హక్కుల సాధనకు పోరాటం చేద్దామని త్రిచక్ర పొదుపు పరపతి పరస్పర సహాయ సహకార సంఘం కో ఆర్డినేటర్ నేరేళ్ల రవీందర్‌రెడ్డి, అధ్యక్షుడు ఈసంపల్లి సంజీవ పిలుపునిచ్చారు. శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో త్రిచక్ర సొసైటీ 4వ మహాసభ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత